నీరుపయోగం.. పట్టించుకోరేం?



లాలాపేటలో పని చేస్తున్న చేతిపంపు దుస్థితి

తార్నాక డివిజన్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చేతిపంపులు(బోరింగ్‌లు) గత కొంత కాలం నుంచి నిరుపయోగంగా మారాయి. వాటి నిర్వహణ చూసుకోవాల్సిన అధికారులు వాటివైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. కొన్ని ప్రాంతాల్లో చేతి పంపులు పని చేసినప్పటికీ వాటి చుట్టూ నిర్మాణం చేసిన సిమెంట్ దిమ్మెలు పాడవడంతో ప్రజలు ఉపయోగించుకునే పరిస్థితి లేదు. తార్నాక గోఖుల్ నగర్, లాలాపేట, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో చాలా వరకు చేతి పంపులు అలంకార ప్రాయంగా మారాయి. వాడుక నీటి కోసం చేతి పంపులను వెంటనే మరమ్మతు చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. –లాలాపేట



తార్నాక గోఖుల్ నగర్‌లో..

క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: ఈఎస్ఐ, ఎయిర్‌పోర్ట్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ బానోతు చరణ్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బాపూనగర్, జస్టిస్ రమణ లేన్, అప్పర్ వాటర్ ట్యాంక్, ఆంధ్రాబ్యాంక్ లేన్. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బేగంపేట పేస్ హాస్పిటల్, గురుమూర్తిలేన్, మోతీలాల్‌నెహ్రూ నగర్, ఎయిర్ కార్గో, భగత్‌సింగ్‌నగర్, శ్యాంలాల్ బిల్డింగ్స్, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

14న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా

సనత్‌నగర్: జెక్‌కాలనీలోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఈ నెల 14న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ పాసైన వారు పాల్గొనవచ్చన్నారు. ప్రముఖ బహుళ జాతి కంపెనీలైన ఉషా, సెట్విన్, ఎంటీఆర్, జీఓసీఎల్, జయలక్ష్మీ హ్యుందాయ్ తదితర సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా యువతీ యువకులు, హాజరుకావచ్చని మరిన్ని వివరాలకు 9908849165, 98859 66522 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

సీవరేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

చిలకలగూడ : సీతాఫల్‌మండి డివిజన్ మైలార్‌గడ్డలో రూ.6.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీవరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను గురువారం జలమండలి మేనేజర్ అన్విత్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. నూతన పైప్‌లైన్ నిర్మాణంతో కలుషిత జలాలు, మురుగు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు కార్పొరేటర్ సామల హేమ తెలిపారు.

ఐదేళ్ల లోపు చిన్నారులకు టీకా వేయించాలి



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్: మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో ఐదేళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కార్పొరేటర్ కంది శైలజ సూచించారు. బౌద్ధనగర్ కమ్యూనిటీహాల్లో గురువారం ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను ఆమె ప్రారంభించారు. గతంలో తమ పిల్లలకు టీకాలు ఇప్పించని తల్లులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌గూడ యూపీహెచ్‌సీ వైద్యాధికారిని ఎలిజబెత్, సూపర్‌వైజర్ రత్నకుమారి, ఏఎన్ఎం ఆయేషా, బీఆర్ఎస్ నేత కంది నారాయణ, ఆశావర్కర్లు రాధా, ధన పాల్గొన్నారు.

హోటల్ నిర్వాహకుడికి చేయూత



హోటల్ ప్రారంభిస్తున్న శ్రీనివాస్, రామకృష్ణ

రసూల్‌పురా: జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న హోటల్ నిర్వాహకుడికి బీజేపీ అధికార ప్రతినిధి మన్నె శ్రీనివాస్ చేయూతనిచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కంటోన్మెంట్ బోర్డు మూడవ వార్డు అన్నానగర్ చౌరస్తాలో అనిల్‌కు చెందిన చిన్నపాటి హోటల్ కూలింది. హోటల్ లేక కుటుంబ జీవనోపాధికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ హోటల్ పునర్నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో గురువా రం బోర్డు నామినేటెడ్ సభ్యులు జే. రామకృష్ణతో కలిసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, సతీష్, అనురాధ, భాగ్యలక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

శ్రీనగర్‌కాలనీ: పేదలకు అండగా బీజేపీ ప్రభుత్వం ఉంటుందని బీజేపీ నేత లంకల దీపక్‌రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్‌లోని సాత్‌శంకర్‌లాల్‌నగర్‌లో నివాసముండే సయ్యద్ షఫీ అనే దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్‌ని అందజేశారు. నేతలు ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, నగేష్, రాజేష్, సునీత, విజయ్, గణేష్, మోయిన్, చిన్న, రాజేశ్వరి, ప్రభాకర్, కనకరాజు పాల్గొన్నారు.

సందడిగా 'కళా ఉత్సవ్'



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

సనత్‌నగర్: హిందూ పబ్లిక్ స్కూల్‌లో 'కళా ఉత్సవ్–2023' గురువారం సందడిగా జరిగింది. ప్రతియేటా జరిగే స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ మల్లేష్‌గుప్తా స్మారక అంతర పాఠశాలల నృత్య పోటీలు ఈ ఏడాది కూడా ఉత్సాహంగా జరిగాయి. నగరం నలుమూలల నుంచి 29 పాఠశాలల విద్యార్థులు హాజరై కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. దేశభక్తి గీతాలకు లయబద్ధంగా సాగిన డ్యాన్స్‌లతో హోరెత్తించారు. కళా ఉత్సవ్–2023 పోటీల్లో నిజాంపేటలోని గ్యాంగస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. వీరితో పాటు అబిడ్స్‌లోని వినయ విద్యాలయ స్కూల్ ద్వితీయ, ప్రగతినగర్‌లోని ప్రగతి సెంట్రల్ స్కూల్ తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. అలాగే సనత్‌నగర్‌లోని లిటిల్ స్కాలర్ స్కూల్, కూకట్‌పల్లిలోని డీఏవీ పాఠశాలలకు ఉత్తమ కాస్ట్యూమ్స్ కింద ప్రత్యేక బహుమతులు దక్కాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కోవిద హృదయ ఫౌండేషన్ డైరెక్టర్, టాలీవుడ్ డిజైనర్ డాక్టర్ అనూహ్యారెడ్డి హాజరై మాట్లాడారు. ఆలోచనల దిశగా యువత ముందుడుగు వేసినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధించగలుగుతారన్నారు. భారతీయ సాంస్కృతిక, సంప్రదాయ సంపదను భావితరం విద్యార్థులు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ గౌతంరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రావు, స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, ప్రతినిధులు కంజర్ల చంద్రకళాయాదవ్, డాక్టర్ హెచ్ఎస్ త్రిపాఠి, సూర్యనారాయణ, హిందూ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాధిక పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న అతిథులు

గద్దర్, జహీరుద్దీన్ అలీల మరణం తీరనిలోటు

బౌద్ధనగర్: పీడిత ప్రజల గొంతుకలు గద్దర్, జహీరుద్దీన్ అలీల మరణం సమాజానికి తీరనిలోటని ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మందకుమార్ అన్నారు. గురువారం పార్శిగుట్ట చౌరస్తాలోని అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ముందు గద్దర్, జహీరుద్దీన్‌ల చిత్రపటాలకు ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ కోఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద కుమార్ మాట్లాడుతూ.. వీరిరువురు తుది శ్వాస వరకు పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తమ పాట, మాట ద్వారా నిలదీస్తూ అట్టడుగు వర్గాల ప్రయోజనాల కోసం ఉద్యమించారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగతో ఎన్నో వేదికలను పంచుకొని సామాజిక న్యాయం కోసం పేద ప్రజల హక్కుల సాధన కోసం కలిసి నడిచాడన్నారు. గద్దర్ ఆశయం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇనుముల నరసయ్య, మంతిని సామ్యూల్, తుమ్మల శివప్రసాద్, పవన్‌గౌడ్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు


ప్రభుత్వ పాలనాశాస్త్రంలో మార్పులు అవసరం



పద్మనాభయ్యతో ఓయూ ప్రొఫెసర్లు

ఉస్మానియా యూనివర్సిటీ: మారిన టెక్నాలజీకి అనుకూలంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వ పాలనాశాస్త్రంలో మార్పులు అవసరమని కేంద్ర హోంశాఖ మాజీ సెక్రటరీ, అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా చైర్మన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత పద్మనాభయ్య (ఐఏఎస్ మాజీ అధికారి) పేర్కొన్నారు. గురువారం దూరవిద్య కేంద్రంలో ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ డిజిటల్ ఎర ఇష్యూస్, ఛాలెంజస్ అండ్ ప్రాస్పెక్ట్ అనే అంశంపై రెండు రోజుల జరిగిన జాతీయ సదస్సుకు సోషల్ సైన్స్ డీన్ ప్రొ.స్టీవెన్సన్ అధ్యక్షత వహించగా కె.పద్మనాభయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. విశ్రాంత ప్రొఫెసర్లు హరగోపాల్, గట్టు సత్యనారాయణ, సోఫిఅలీ, మోహన్‌రావు, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి ప్రసంగించారు. అనంతరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం హెడ్ ప్రొ.బాలబ్రహ్మాచారి, బీవోఎస్, సదస్సు కన్వీనర్ ప్రొ.అరుణజ్యోతి, డాక్టర్ ప్రేమయ్య, డాక్టర్ తిరుపతి, డాక్టర్ మనోహర్, డాక్టర్ రమణరావు, డాక్టర్ రవితేజా, పరిశోధన విద్యార్థులు పద్మనాభయ్యతో గ్రూప్ ఫొటో దిగారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



దిష్టబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లాలాపేట: పార్లమెంట్‌లో సీఎం కేసీఆర్, తెలంగాణ సర్కారుపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తార్నాకలో బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్‌రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో రైతులు విద్యుత్ కోసం ఎదరు చూస్తే.. నేడు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తూ తెలంగాణ రైతాంగాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనుచిత వ్యాఖ్యలతో పబ్బం గడిపే పార్టీలకు రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.అంజన్న, శివశంకర్, మంత్రి ప్రవీణ్‌కుమార్, డేజింల్, నాగేశ్వర్‌రావు, నానునాయక్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం స్వాధీనం

చిలకలగూడ: గుర్తుతెలియని ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సబిత తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వెయిటింగ్ హాలు సమీపంలో ఓ వృద్ధుడు అపస్మారకస్థితిలో పడిఉన్నట్లు సమాచారం అందుకున్న సెక్యూరిటీ సిబ్బంది, అత్యవసర విభాగానికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

జోరుగా ఓటరు నమోదు



దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న దృశ్యం

లాలాపేట: తార్నాక డివిజన్ వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుంచి ఓటరు నమోదు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. గురువారం లాలాపేట ఇందిరానగర్‌లో జరిగిన ఓటరు న్యూ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మున్సిపల్ సిబ్బందితో కలిసి స్థానిక వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని 18 సంవత్సరాలు నిండిన యువతతో ఓట్లు నమోదు చేయించారు. దీంతో పాటు చిరునామా, ఫోన్ నెంబర్, వయస్సు వంటి మార్పులు, చేర్పులకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనజ, నేతికార్ మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం అభ్యర్థిగా బీసీని ప్రకటించే పార్టీకే మద్దతు

పంజగుట్ట: తెలుగు రాష్ట్రాల్లో జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బీసీలు ఒక్కసారి కూడా ముఖ్యమంత్రి కాలేదంటే అన్ని రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధిని కాంక్షించడంలేదని అర్థం అవుతుందని బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్ అన్నారు. కాని ఇప్పుడు బీసీల్లో చైతన్యం వచ్చిందని రాబోయే ఎన్నికల్లో ఏపార్టీ బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తుందో ఆ పార్టీకే మద్దతు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. గురువారం తుమ్మల బస్తీలో వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి సమస్యలపై ఓబీసీలు అందరూ కలిసి పోరాడాల్సిన సమయం ఆసన్నమైయిందన్నారు.

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

శ్రీనగర్‌కాలనీ: సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకుంటూ.. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం విద్యార్థినులకు ఎంతైనా ఉందని డాక్టర్ అదితి కిషోర్ అన్నారు. గురువారం ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైఫ్ స్కూల్‌లో రోటరీ క్లబ్ హైదరాబాద్, సాక్షి ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ది రక్షిణ్ ప్రాజెక్ట్‌లో భాగంగా 8 నుంచి 10వ తగరతి విద్యార్థినులకు పోక్సో చట్టం, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పలు సందేహాలను అదితి కిషోర్ నివృత్తి చేశారు. మోహనవంశీ, మధుమతి, సాక్షి ఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఈఓ

బల్కంపేట ఎల్లమ్మ ఆలయం ఈఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, ప్రసాదాలను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. –సనత్‌నగర్



నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



రాంలీల మైదానంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆదం సంతోష్

అడ్డగుట్ట: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని క్యారేజ్ వర్క్‌షాప్ బ్రాంచ్ చైర్మన్ ఆదం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో లాలాగూడలోని క్యారేజ్ వర్క్‌షాప్ గేటు వద్ద నిర్వహించిన నిరసనలో సంఘ్ డివిజనల్ అధ్యక్షుడు బాబు నాయక్, ఎలక్ట్రికల్ బ్రాంచ్ చైర్మన్ ప్రసాద్, రెడ్డి పాల్గొన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంలోని అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాలు ఢిల్లీలోని రాంలీల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదం సంతోష్ నేతృత్వంలో పలువురు నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, మాడిశెట్టి నరేష్, అఫ్జల్, లాలాగూడ బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి



జెర్సీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిలకలగూడ : నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోషియేషన్ సౌజన్యంతో సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇన్విటేషనల్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ జెర్సీని అసోషియేషన్ చైర్మన్ నాగులూరి సాయిబాబా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు తన తండ్రి నాగులూరి నర్సింహ జ్ఞాపకార్థం షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు షీల్డ్‌లతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాజీవ్, అనీల్‌కుమార్, రఘునందన్, జితేంద్ర, స్వామి, రాంబాబు, శేఖర్,బాలరాజు, ప్రవీణ్, శ్రీనివాస్, మున్నా, శశాంక్, నీలిమా, రమాదేవి, సువర్ణ, హాసిని, నస్రీన్, సౌజన్య ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై ప్రధాని మౌనం వీడాలి



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

రాంగోపాల్‌పేట్: మణిపూర్‌లో మణిపూర్‌లో వందల సంఖ్యలో అమాయకుల ప్రాణాలు పోతున్నా ప్రధాని మోదీ నిర్లక్ష్య వైఖరితో మౌనం వీడటం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవకన్ విమర్శించారు. గురువారం రెజిమెంటల్‌బజార్‌లోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రధాని అనుకుంటే ఒక రోజులేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని కానీ.. ప్రధానికి చిత్తశుద్ధి లేకపోవడంతోనే పరిస్థితి సద్దుమణగడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి నిర్లక్ష్య వైఖరి మంచిది కాదన్నారు. ఇప్పుడు హర్యానాలో కూడా మతకల్లోహాలు చెలరేగాయని అమాయకుల ఇళ్లు కూలగొడుతున్నారని కేంద్ర ప్రభుత్వం కూడా విఫలం కావడంతో పార్లమెంట్‌ను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. నాయకులు నాగేష్ యాదవ్, ఆరోగ్యం, హోసీ టాచర్ ఎల్ఎంరెడ్డి, జూడ్‌పాల్, శ్రీనాథ్, శ్రవణ్, మరియన్, రిమాండ్, సింద్రా, బాబూరావు పాల్గొన్నారు.

బాధ్యతల అప్పగింత



నియామకపు పత్రాన్ని అందిస్తున్న శ్యాంసుందర్‌గౌడ్

సికింద్రాబాద్: సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీలోని వివిధ విభాగాలకు కన్వీనర్లను గురువారం నియమించారు. మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి నేతృత్వంలో నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహంకాళి జిల్లా బీజేపీ మున్సిపల్ సెల్ కన్వీనర్‌గా నగరపు శ్యామ్, ఫిషరీస్ సెల్ కోకన్వీనర్‌గా మూట గణేశ్, మున్సిపల్ సెల్ కోకన్వీనర్‌గా అల్లాడి కరుణాకర్ పటేల్‌ను నియమించి వారికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్‌గౌడ్, మేకల సారంగపాణి మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలో అమలవుతున్న సుపరిపాలనను అన్ని వర్గాల ప్రజలకు తెలియజెప్పి పార్టీని బలోపేతం చేయడం కోసం అనుబంధ సంస్థలు ఏర్పాటు చేసి కన్వీనర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కందాడి నాగేశ్వరరెడ్డి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

స్కైవేలకు స్థలాల అప్పగింతకు ఆర్మీ ఓకే

నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

కంటోన్మెంట్: రాజీవ్ రహదారి, మేడ్చల్ హైవే మార్గాల్లో ప్రతిపాదిత స్కైవేలు, ఎస్ఆర్‌డీపీ కోసం ఆర్మీ స్థలాల అప్పగింతకు రక్షణ శాఖ ఆమోదం తెలిపిందని బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు బోర్డు సర్క్యులర్ ఎజెండా ద్వారా ఆమోదం తెలిపామని, పూర్తిస్థాయి తీర్మానం కోసం శుక్రవారం ప్రత్యేక బోర్డు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లోనూ ఇదే తరహా ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించిందన్నారు. నాటి ప్రతిపాదనలో స్కైవేలతో పాటు సెక్రెటేరియేట్ కు కూడా స్థలం ఇచ్చేందుకు కేంద్ర సూత్రప్రాయ అంగీకారం తెలిపిందన్నారు. అయితే కంటోన్మెంట్ బోర్డుకు యేటా రూ.31 కోట్ల సర్వీసు చెల్లించాలన్న డిమాండ్‌తో రాష్ట్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకుందన్నారు. తాజా ప్రతిపాదనలకు అనుగుణంగా కంటోన్మెంట్ స్థలాలు 33 ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్మీ స్థలాలు కూడా కలిపితే మొత్తం 150 ఎకరాలకు పైచిలుకే ఉంటుందన్నారు. ఏఓసీ ప్రత్యామ్నాయ రోడ్లకు సైతం ఆర్మీ అధికారులు కొన్నేళ్ల క్రితం స్థలం ఇచ్చేందుకు అంగీకరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ స్పందించడం లేదన్నారు. ఈ సారైనా త్వరితగతిన స్పందించిన స్కైవేల నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర, రాష్ట్ర మోసపూరిత విధానాలను ఎండగట్టాలి



కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సమావేశమైన నీలిమ

అమీర్‌పేట: సనత్‌నగర్‌లో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు బలంగా ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ అన్నారు. గురువారం అమీర్‌పేట డివిజన్ బల్కంపేటలో సీనియర్ నాయకులతో సమావేశమై మాట్లాడారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తే ప్రజలు మన వెంట ఉంటారన్నారు. సీనియర్ నాయకులు ముందుండి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర మోసపూరిత విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, శ్రీనివాస్ యాదవ్, వీరేందర్‌గౌడ్, శంకర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, రాజు, దేవేందర్‌గౌడ్, రవి, వర్మ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బోనాలు నిర్వహించుకోవాలి



ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు చేస్తున్న సీఐ విద్యాసాగర్ రెడ్డి

రసూల్‌పురా: ఈ నెల 13, 14 తేదీలలో జరిగే శ్రావణ మాస బోనాల జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కార్ఖాన సీఐ విద్యాసాగర్ రెడ్డి సూచించారు. గురువారం ఏసీపీ శ్రీధర్ ఆదేశాల మేరకు పీఎస్ పరిధిలోని పలు దేవాలయాల నిర్వాహకులు, బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాలతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అదే విధంగా ఫలహార బండ్ల, తొట్టెల ఊరేగింపులు నిర్దీత సమయాల్లో పూర్తి చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బోనాల జాతర నిర్వహించేందుకు సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.